# CONSUMER CLUB ACTIVITIES 2019 -20

On the eve of National Consumer Rights Day,the Consumer club conducted a special Programme on consumer awareness among students on 24 .01.2020 .Dr . R.Rajendra Naidu Principal has presided over the function and gave the keynote address . Consumer club convenor S.Prasanna Kumar coordinated the Programme and talked extensively about the new consumer act 2019 and how it protects the consumers from new types of fraud . Importance , Nature and Scope of new Consumer act 2019 explained by other members of the consumer club.Prizes were distributed to the students who performed well in the college level competitions . Around 70 students have attended the function.

# వినియోగదారుల చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

పుత్తూరు టౌన్, జనవరి 24: వినియోగదారుల పరిరక్షణ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పుత్తూరు డిగ్రీ కళాశాలలో వినియోగ దారుల హక్కుల చట్టం 2019పై అవగాహన సదస్సు నిర్వహించారు. కొనుగోళ్లలో నాణ్యత, మోసాలు, అధిక ధరలు, కల్తీలు, తూకాల్లో మోసాలపై జిల్లా ఫోరంలో కేసులు వేసి ఉచిత న్యాయసేవలు పొందవచ్చన్నారు. కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవాలని తెలిపారు.

ఆంధ్రజ్యోతి ABN We Report You Decide
Sat, 25 January 2
https://epaper.ar

ఈనాడు
epaper.eenadu.net

# వినియోగదారుల చట్టం ఉపయోగించుకోండి

**పుత్తూరు,న్యూస్‌టుడే:** వినియోగ దారుల పరిరక్షణ చట్టం-2019ను సద్వినియోగం చేసుకుంటే వినియోగదారులు మోసపోయే అవకాశం ఉండదని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వినియోగదారుల క్లబ్ కన్వీనర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019ను అనుసరించి, జిల్లా వినియోగదారుల ఫోరం పేరును జిల్లా కమీషన్‌గా మార్చి పరిధిని విస్తరించారన్నారు. పరిహారం కోరే వస్తుసేవల విలువ రూ.కోటికి మించని వివాదాలను జిల్లా కమీషన్‌లోనే పరిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా కళాశాల, జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు అందించారు. కార్యక్రమంలో రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ భాస్కర్ రాజు, రసాయనశాస్త్రం అధ్యాపకులు డాక్టర్ రమేష్, మణి, లావణ్యకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రనాయుడు

Date : 25/01/2020 EditionName : ANDHRA PRADESH( CHITTOOR, NAGARI ) PageNo : Page 02

# వినియోగదారుల చట్టంతో మోసాల నుంచి రక్షణ

**పుత్తూరు:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వినియోగదారుల చట్టం –2019 మోసాల నుంచి రక్షణ ఇస్తుందని ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రనాయుడు అభిప్రాయపడ్డారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాలలో శుక్రవారం విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ, తూకంలో మోసాలు, నాణ్యతలో మోసం, అనైతిక వ్యాపారాల నుంచి వినియోగదారులను ఆ చట్టం కాపాడుతుందన్నారు. ఈ–కామర్స్, టెలీషాపింగ్, మల్టీలెవల్ మార్కెటింగ్‌ను చట్టం పరిధిలోకి తీసుకురావడం వినియోగదారులకు మరింత రక్షణ కల్పించారన్నారు. కళాశాల వినియోగదారుల క్లబ్ కన్వీనర్ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నూతన చట్టం ప్రకారం జిల్లా వినియోదారుల ఫోరంను జిల్లా కమిషన్‌గా మార్చినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గతంలో రూ. 20 లక్షల వరకు పరిహారం కోరే అవకాశం ఉండగా కొత్త చట్టం ద్వారా రూ. కోటి వరకు పరిహారం కోరేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. వినియోగదారుల చట్టంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రశంసాపత్రంతో పాటు బహుమతులు అందించారు.



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్

సాక్షి Sat, 25 January 2020
https://epaper.sakshi.com/c/48337144

# మోసాలపై అప్రమత్తత అవసరం




మాట్లాడుతున్న రాజారెడ్డి

**పుత్తూరు:** మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు రాజారెడ్డి సూచించారు. శనివారం ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల భద్రత, సమాచారం, హక్కులను వివరించారు. వినియోగదారుల క్లబ్ కన్వీనర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ బిల్లు రెండు రోజుల క్రితం పార్లమెంట్‌లో ఆమోదం పొందిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలో చట్టరూపం దాల్చితే వినియోగదారుల హక్కులకు రక్షణగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో కళాశాల ఫైనల్ ఇయర్ బీఎస్సీ విద్యార్థి నవీన్‌కుమార్ ప్రథమస్థానం సాధించి రూ.3 వేలు ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారు. అలాగే వ్యాస రచన పోటీల్లో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుప్రియ జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో వారికి జ్ఞాపికలను అందించారు. అధ్యాపకులు బాలసుబ్రమణ్యంరెడ్డి, డీఆర్సీ కన్వీనర్ నరసింహులు, భాస్కర్ రాజు, ఉషారాణి, లత, శ్రీకాంత్‌రెడ్డి, సరిత, గంగాధరం, యతీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 23 December 2018
https://epaper.sakshi.com/c/35125927